# బాంతల్లి చీర



'ఈ వేళ మీ వదినగారి ఇంటికి వెళ్లానండీ!'

భోజనం ముగించుకుని గుమాస్తా మూర్తి వారింట్లో మంచం మీద వెన్నెల చల్లదనం అనుభవిస్తూ పడుకున్నాడు. మామూలుకన్న చాలా త్వరగా శ్యామల తన పనులు ముగించుకొని రావడమూ, చాలా బుద్ధిమంతురాలిలాగా ఈ మాటలు మొదలు పెట్టడమూ, మూర్తిగుండెలో కళ్ళు సారి కొట్టుకున్నాయ్ ఏదోలడాయ్ తెచ్చిందేమో శ్యామల తన అన్నగారింట్లోనని. అందుకని ఏమీ అనకండా 'అహా' అని ఊరుకున్నాడు, తరువాత మాటలకి ఎదురు చూస్తూ.

'ఇంటినించి వాళ్ళకి నిన్ననే ఉత్తరం వచ్చిందట. అంతా క్షేమంగా ఉన్నారట. మీ చెల్లెలు పెళ్లి సంబంధాలు చూడమనీ, మీతో కూడా చెప్పమనీ వ్రాశారట...'

'ఏమున్నా 'గొడవ'లు జరిగిఉంటే ఈపాటికి శ్యామల చెప్పేసే ఉండును. కాని అలాటిదేమీ లేదని ధృవపడ్డాక మూర్తి గుండె కుదుటపడ్డది. నెమ్మదిగా అడిగాడు: 'విశేషాలేమిటైతే?'

'విశేషాలేమున్నాయ్? మూడుకి బయలుదేరి వెళ్లాను - అయిదుకి చల్లగా తిరిగి వచ్చాను.'

'మంచిపని చేశావ్'

'ఈవేళ మీరు స్వామి కొట్టుకి వెళ్ళారా?'

'ఏం?...?

'అహా... వెళ్ళారా?'

'లేదు'

'సాయంత్రం వస్తూ చూశాను. చాలా చక్కటి చీరలు తెప్పించాడండీ. అందులో ఏదో రకం తెచ్చాడు రెండే చీరలట. ఒకటి మీ వదినగారు కొనుక్కుందిట'

మిగతా సంగతి శ్యామల చెప్పేలోగానే తెలిసింది మూర్తికి - ఆ రెండో చీర శ్యామలకి కావాలని. వాస్తవానికి ఆచీర చాలా ఖరీదైనది. అన్న అంటే పెద్ద ఉద్యోగి కనక ఫరవాలేదు. కాని ఎస్. జి. వో. తనకి అలాటి చీర కొనడానికి తాహతేది?

శ్యామల మళ్లీ సాగించింది: 'ఖరీదుతక్కువండీ అంత చక్కటి చీరకి నలభై ఎనిమిది రూపాయలేమిటి ఖరీదని?'

తన అరవై ఎనిమిది రూపాయిలూ ఆ ఖరీదుకి ఎంత దగ్గరో ఆలోచించుకుంటున్న మూర్తికి శ్యామల ఉద్దేశాలకి చిన్న నవ్వు

ఇచ్ఛాపురపు జగన్నాథరావు

వచ్చింది. గత రెండు మాసాల్లోనూ బియ్యానికి అట్టే ఖర్చు లేక పోబట్టి మూర్తి తన సేవింగ్స్ అకౌంటుని రెండునుంచి ఏభైకి పెంచ్చించ గలిగాడు. శ్యామల కళ్ళకక్కడ పడ్డాయ్ అను కున్నాడు. అదీకాక మనసా మూర్తికి ఆచీర నచ్చలేదు. ఉదయం దాసు షాపులో ఆ చీరని చూడగానే అతనికి తట్టింది-శ్యామల ఆ చీరలో జోబాలాగ కనిపిస్తుందని.

శ్యామల అందిస్తూన్న తమలపాకు చిలకలు వేసుకుంటూ అన్నాడు మూర్తి 'ఎక్కడ కొన గలం శ్యామలా మనం అలాటి చీరలు? అదీ గాక, ఏంబావుందా వికారపు చారలూ చీరాను?'

కొంచెం చిన్నబుచ్చుకున్నట్టయి శ్యామల కొంచెంసేపాగి, తిరిగి అంది...'అలాగున అంటా రేమిటండీ? చాలా చక్కగా ఉంది. మీా కిష్టం లేకపోతే చెప్పెయ్యరాదూ? అడగక అడగక అడిగితే కాదన్నా రనుకుని ఊరుకుందును.'

మూర్తి ఏమీా మాటలాడలేదు. శ్యామల కూడా ఏమీా మాట్లాడకుండానే పడుకుంది.

శ్యామల ఉదయం లేచి కాఫీ పెట్టి మూర్తిని లేపే అలవాటు, మర్నాడు జాగ్రత్తగా తప్పించుకుంది. గతరాత్రి మూర్తి శ్యామల తన్ను డబ్బుకోసం బతిమిలాడుతుం దనీ ఆ ఒక్క కోర్కె తీర్చమని ప్రాధేయపడు తుందనీ అనుకున్నాడు. కాని శ్యామల ప్రవర్తన అతనికి చాలా చిరాకు కలిగించింది. పుట్టింట ఏకైకత్వం ఆమెలో పెంకెతనమూ పట్టుదలా కలిగించా యనుకున్నాడు. ఉదయం ముభావంగానే లేచి కాలకృత్యాలు తీర్చుకుని తన గదిలో ఉన్న కాఫీ త్రాగి మామూలుగా ఇంట్లో పేపరుతో కూర్చోకుండా వీధిలోకి వెళ్లి పోయాడు. మళ్ళా పది గంటలకి తిరిగివచ్చి యాంత్రికంగానే భోజనంచేసి ఆఫీసుకి వెళ్లి పోయాడు.

మూర్తీ, శ్యామలాకూడా ఈ విషయంలో పరస్పరం నిందారోపణలు (మనసా) జరుపు కుంటూ వచ్చారు. ఇరువురూ సంభాషణ చాలా వరకు తగ్గించారు. మూర్తి 'రుమాలు' అంటే 'గదిలో పెట్టారు' అని శ్యామల అనడంతో గడచిపోయిం దొకరోజు. 'తలుపు వేసుకోవాలి' అని మూర్తి అనేయడంతో చెల్లిపోయింది మరొకరోజు. 'కోరకకోరక చిన్నకోర్కె కోరితే అంత బండగా కాదనాలా?' అనుకుంది శ్యామల. ఏభైరూపాయల చీరకోసం రెండు వందల రూపాయల జీతగాడైన అన్నతో ఈ సామ్యమూ, తనతో ఈ పట్టుదలా ఎందుకని ప్రశ్నించుకున్నాడు మూర్తి. ఇరువురి హృద యాలూ ఈ పరాభవ కోపాగ్నులతో మండి పోసాగాయ్.

కాలం ఏ గాయాలనైనా మాన్పుతుంది. ఖుషాసాగా నవ్వులతో స్వర్గంలాగ గడపవలసిన కాలాన్ని ఇద్దరూ వృధా పుచ్చుకుంటున్నారని నెమ్మదిగా అనుకోసాగారు మూర్తీ, శ్యామలా కూడా. సంభాషణ మానేసిన ఒకవారానికి అవ తల వాళ్ళదే తప్పంతా అనీ, వాళ్ళే ముందర మాటలాడాలనీ వారి భావాలు అవతలి వాళ్ల ముందు మాటలాడితే బాగుండుననే వరకూ మారాయ్.

కాని, వాస్తవంగా ఆ ఇద్దరిలోనూ మూర్తి ఎక్కువ మథనపడ్డాడీసంఘటనకి. నాటికి మూడు నెలల క్రింద కాపురానికి వచ్చేవరకూ అత్యంత గారాబంతో పెరిగిన శ్యామల ఆ మాత్రం పట్టు చూపడం న్యాయమనీ, కోరకకోరక కోరినదానిని తాను మొరటుగా కాదనడం తనదే తప్పనీ భావించసాగాడు.

ఆనాడు మూర్తి జీతాలు పుచ్చుకున్నాడు. ఆరాత్రికి శ్యామలతో ఏమైనాసరే మాటలా డాలని నిశ్చయించుకున్నాడు. క్షుబ్ధ నించి మామూలుకన్న ఓనిముషం పెందరాళే వెళ్లాడు.

బట్టలు మార్చుకుని తనగదిలో కూర్చుని ఈ వారం ఎంత చెడ్డగా ఉందో ఆలోచింప సాగాడు. ఇంతట్లో శ్యామల పిలుపు-'భోజనా నికి రావచ్చు' నని. ఈ వారంరోజులలాగా మూర్తి తక్షణమే భోజనానికి వెళ్లడం మాని వేశాడు. మరో ఐదు నిమిషాలకి మళ్ళీ పిలుపు- 'వడ్డన అయింది' అని. మూర్తి కదలలేదు- పలక లేదు.

వడ్డించుకుని ఎంతసేపు కూర్చుంటుంది శ్యామల? మరో ఐదు నిమిషాలకామె అతని గదిదగ్గరకి రాక తప్పిందికాదు. అందుచేత ఆమె అతని గది గుమ్మందగ్గర నిలబడి ప్రక్కకి చూస్తూ అన్నది, 'వడ్డించేశాను. దయచేసి భోజనానికి రండి.'

'దయచేసి' అని శ్యామల అనడం మూర్తి పశ్చాత్తాపానికి ఆజ్యం అయింది. అతననుకున్నాడు - పాపం! ఎంత అస్వతంత్రులు వీళ్లు! అని. ముద్దుగా అన్నాడతనప్పుడు -'ఆ దయ చేసి' లు మానేస్తే వస్తాను.'

కాని శ్యామల ఇంక తట్టుకోలేకపోయింది. నీరు చెక్కిళ్ళమీదనుంచి వేగంగా జారిపోసాగింది. గాద్గదికంగా అందామె:

'ఎందుకిలాగ ఏడిపిస్తారు? నాదే పొరపాటు. భోజనం చెయ్యండి వచ్చి'

తొందరగా ఆమె కన్నీళ్లు తుడుస్తూ మూర్తి సానునయంగా అన్నాడు: 'పొరపాటు నాదే శ్యామలా. పద భోంచేద్దాం జరిగినదంతా మరచిపోయి'

వాళ్లిద్దరి హృదయాల మురికినీ ఆ కన్నీళ్లు కడిగేశాయ్. వాళ్లిద్దరి హృదయాలలో రగులుకున్న అగ్ని ఆ కన్నీళ్లు చల్లార్చాయ్.

శ్యామల వద్దంటున్నా, మర్నాడు మూర్తి ఆమెకా చీర ఖరీదు ఏభై రూపాయలూ ఇచ్చి బజారుకి బలవంతాన పంపించాడు మధ్యాహ్నం ఆఫీసుకి పోతూ.

సాయంత్రం ఇంటికి పోతూనే అడిగాడు- 'చీర తెచ్చావా?' అని. కాని శ్యామల తేలేదు. మొదట ఆ చీర అమ్మకం అయిపోయిందేమో ననుకున్నాడు. కాని చిరునవ్వుతో అంది శ్యామల.

'ఎనిమిది రోజులై ఆచీర ఆ బీరువాలో ఎవ్వరూ కొనక అలాగే ఉంది, అంత ఎవరికీ నచ్చకపోతే నాకేం కావాలి?'

మూర్తికేమీ తోచలేదు అతనామె వేపు చూస్తూ తెల్లబోయి శ్యామల మళ్ళా కాఫీతో వచ్చేదాకా అలాగే ఉండిపోయాడు



సెంట్ జాన్ అంబులెన్సు పెరేడ్:

గత ఆదివారం మద్రాసులో జరిగిన పై సంస్థ వార్షికోత్సవ సమయంలో నర్సుల దళం గవర్నరు గారికి గౌరవ వందనం యిస్తున్న దృశ్యం.